ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి : 18 సంచిక : 322 శనివారం, జులై 19, 2025 పేజీలు:4 వెల: 1 రూ/

Published from Hyderabad, Medak Nalgonda, Karimnagar, Warangal, Khammam




## కేసీఆర్ రాసి పెట్టుకో..

# 2034 వరకు నేనే సీఎం

### – నాగర్ కర్నూలు సభలో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పాలనలోనే ఎక్కువ అన్యాయం జరిగిందన్న రేవంత్ రెడ్డి
- ఎంపీగా గెలిపిస్తే పాలమూరు ప్రాంతానికి ద్రోహం చేశారన్న ముఖ్యమంత్రి
- పదేళ్ల పాలనలో పాలమూరు ప్రాంతానికి ఏమీ చేయలేదని విమర్శ
- కేసీఆర్‌కు మద్దతివ్వడానికి శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలకు సిగ్గుండాలన్న రేవంత్ రెడ్డి

**కొల్లాపూర్** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ మండలం జటప్రోల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. తమ ప్రభుత్వం అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. అయితే ఆయన ప్రసంగం ఎక్కువగా భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌పై తీవ్రస్థాయి విమర్శలతో కొనసాగింది. 'పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపితే, ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమీ లేదు' అని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక తెలంగాణలోని ప్రాజెక్టులకు ఎక్కువ అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు

మిగతా 2లో

## భాగ్యనగరాన్ని ముంచెత్తిన

# భారీ వర్షం

### – రహదారులన్నీ జలమయం



**హైదరాబాద్** హైదరాబాద్లో పలు ప్రాంత్లాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో జనం తడిసి ముద్దయ్యారు. దీనికితోడు వరదనీరు రహదారుల పైకి రావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కార్యాలయాల్లో విధులు ముగించుకుని ఇళ్లకు చేరుకునే ఉద్యోగులు వర్షంలో అవస్థలు పడ్డారు. దీంతో వారు మెట్రోలైన్ కింద భాగంలో, దుకాణాల వద్ద తల దాచుకున్నారు. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. నాలాల నుంచి మురుగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. మరోవైపు ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. వరద నీటి కారణంగా ప్రజలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. రంగంలోకి దిగిన జీహెచ్ఎంసీ మాన్సూన్ బృందాలు వరద నీటిని తొలగించే ప్రయత్నాలు చేస్తున్నాయి. మూసాపేట, అమీర్‌పేట, బేగంపేట, మియాపూర్, కూకట్‌పల్లి, ప్రగతినగర్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. ఖైరతాబాద్, నాంపల్లి, కోఠి, చాదర్‌ఘాట్, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో వర్షం కురిసింది. బోయిన్పల్లి, మారేడ్‌పల్లి, తార్నాక, ఓయూ క్యాంపస్, హబ్సిగూడ, సికింద్రాబాద్, అల్వాల్, తిరుమలగిరి ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి.
ఆర్టీసీ క్రాస్‌రోడ్, అశోక్‌నగర్, గాంధీనగర్, ఉప్పల్, నాచారం, మల్లాపూర్, ముషీరాబాద్, కవాడిగూడ, భోలక్‌పూర్, చిక్కడపల్లి, హిమాయత్‌నగర్‌లో వాన దంచికొట్టింది. రాజేంద్రనగర్, అత్తాపూర్, మణికొండ, గండిపేట్, నార్సింగి, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో వర్షం కురవడంతో రోడ్లన్నీ నీటితో నిండిపోయాయి. గచ్చిబౌలి, రాయదుర్గం, మాదాపూర్, హైటెక్సిటీ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మాదాపూర్ నెక్టార్ గార్డెన్ వద్ద వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. రోడ్డుపై వరద నీరు ప్రవహించడంతో గచ్చిబౌలి బయోడైవర్సిటీ నుంచి ఐకియా మార్గంలో ట్రాఫిక్ స్తంభించింది. హైటెక్సిటీ నుంచి కేపీహెచ్‌బీ మార్గంలో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. మియాపూర్– గచ్చిబౌలి మార్గంలో వరద నీరు రహదారిపైకి చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా మలక్‌పేట్, మూసారంబాగ్ ప్రాంతాల్లో రోడ్లపై వరద చేరి చెరువులను తలపిస్తోంది. మరికొన్ని చోట్ల వరద నీటిలో కార్లు సైతం మునిగాయి. ఈదురుగాలులు, భారీ వర్షం కారణంగా పలుచోట్ల అధికారులు కరెంట్ సరఫరా నిలిపివేశారు.మరోవైపు ఉప్పల్‌లో రోడ్డుపైకి భారీగా

మిగతా 2లో

## హైదరాబాద్‌లో

# భారీగా వరదలు

### – అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్** హైదరాబాద్ నగరంలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి అనేక ప్రాంతాలు నీట మునిగాయి. లోతట్టు కాలనీల్లోకి భారీగా వరద నీరు చేరుతోంది. ఈ మేరకు హైదరాబాద్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు అధికారులు. భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి

మిగతా 2లో








## మహారాష్ట్ర వద్దు.. తెలంగాణ ముద్దు

### – మరోసారి తెరపైకి వచ్చిన 12 గ్రామాల సమస్య

**హైదరాబాద్** తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులోని 12 గ్రామాల సమస్య మరోసారి తెరపైకి వచ్చింది. ముంబాయిలో జరిగిన ఒక సమావేశంలో 12 సరిహద్దు గ్రామాలు మావే అంటూ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ చేసిన వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల్లోను చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు మహారాష్ట్ర సీఎం వ్యాఖ్యలను కొన్ని గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.

మిగతా 2లో



## తమ్ముడు లాంటి లోకేష్‌ను

# కలిస్తే తప్పేంటి.?

### – కేటీఆర్ సంచలన కామెంట్స్



**హైదరాబాద్** తెలంగాణ రాజకీయాలు ఎప్పుడూ వేడిగా ఉంటాయి. ముఖ్యంగా అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. ఈ మధ్య కాలంలో.. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మధ్య జరుగుతున్న రాజకీయ వాదోపవాదాలు ఒక నాటకాన్ని తలపిస్తున్నాయి. తాజాగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఈ పోరును మరింత తీవ్రతరం చేశాయి.'రేవంత్‌రెడ్డికి ఎప్పటికీ కేసీఆర్ స్థాయి రాదు' అంటూ కేటీఆర్ తన విమర్శలకు పదును పెట్టారు. కాంగ్రెస్ పాలనతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన స్పష్టం చేశారు. తమ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణను అనేక రంగాల్లో నెం.1గా నిలిపామని గుర్తు చేశారు. తాము తప్పు చేయలేదు కాబట్టే ఇంత ధైర్యంగా మాట్లాడుతున్నామని కేటీఆర్ పునరుద్ఘాటించారు. "ఆధారాలు లేకుండా డ్రగ్స్, హీరోయిన్స్ అంటూ అనవసర ఆరోపణలు చేస్తున్నారు" అని కేటీఆర్ రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. 'దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం?' అని ప్రశ్నిస్తూ, దమ్ముంటే ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. "ఇంకెంతకాలం ఆరోపణలు చేస్తారు? కాంగ్రెస్ ఇచ్చిన హామీల సంగతేంటి?" అంటూ

మిగతా 2లో

## ఆర్జీ కార్ హత్యాచార నిందితులను

# టీఎంసీ కాపాడే ప్రయత్నం

### – మమతపై మోదీ విమర్శలు



**కోల్కతా** అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలన్న భారత్ సంకల్పం గురించి ఇప్పుడు ప్రపంచమంతా చర్చ జరుగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. దేశంలో కనిపిస్తున్న మార్పులే అందుకు కారణమని, వాటిపైనే అభివృద్ధి చెందిన భారత్ అనే భవనం నిర్మితమవుతుందని చెప్పారు. బంగాల్‌లో ఆయిల్, గ్యాస్, పవర్, రైల్, రోడ్డు రంగాలకు సంబంధించి 5వేల 4వందల కోట్ల వ్యయంతో కూడిన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం దుర్గాపుర్‌లో జరిగిన సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆర్జీ కార్ ఆస్పత్రిలో జరిగిన హత్యాచార ఘటనలో టీఎంసీ ప్రభుత్వం నిందితులను కాపాడే ప్రయత్నం చేసిందని దుయ్యబట్టారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీలు గౌరవించబడుతున్నట్లు చెప్పారు. తమకు బెంగాల్ అస్థిత్వమే ముఖ్యమని ప్రధాని మోదీ అన్నారు.మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వంపైనా విరుచుకుపడ్డారు మోదీ. టీఎంసీ పార్టీ బుజ్జగింపు రాజకీయాలు అన్ని హద్దులను దాటివేసిందని ఆరోపించారు. ఇప్పుడు అక్రమణదారులను రక్షించేందుకు ఏకంగా రోడ్ల మీదకు వచ్చి నిరసనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ అవినీతి, బుజ్జగింపు రాజకీయాల వల్ల బంగాల్ యువత నష్టంగా మారిందని అభిప్రాయపడ్డారు. టీఎంసీతో పాటు కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు సైతం బంగాల్ను పట్టించుకోలేదని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పొత్తులో ఉన్న టీఎంసీ, లెఫ్ట్ పార్టీలు బంగ్లాకు శాస్త్రీయ భాష హోదా ఇవ్వలేదని దుయ్యబట్టారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బంగాల్కు ఉద్యోగాల కోసం వచ్చేవారని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని గుర్తుచేశారు. బంగాల్ యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని అన్నారు. ఇదంతా టీఎంసీ చేసిన పరిపాలన ఫలితమని తెలిపారు. వారి పాలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్షీణించిందని, పరిశ్రమలకు, పారిశ్రామికవేత్తలు సైతం ఆసక్తి చూపించడం లేదని చెప్పారు.

మిగతా 2లో

# అమ్మాయి శరీరంపై కమిలిన గాయాలు- పగిలిన లివర్!

**- హత్య కేసులో వీడని చిక్కుముడులు - గండికోట విద్యార్థిని హత్య కేసులో పోలీసుల దర్యాప్తు మరింత వేగవంతం**
**- శతవిధాలా ప్రయత్నిస్తున్నా కొలిక్కి రాని కేసు విచారణ**

**బద్వేలు** కడప జిల్లా జమ్మలమడుగు మండలం గండికోటలో హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని కేసును ఛేదించడానికి పోలీసులు మల్లగుల్లాలు పడుతున్నారు. సాంకేతిక ఆధారాలు సేకరించడానికి గండికోటలో హత్య జరిగిన ప్రాంతానికి గురువారం మరోసారి పోలీసు బృందం వెళ్లి ఆధారాల సేకరణలో నిమగ్నమైంది. బుధవారం గండికోటకు వచ్చిన కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఒక ఆధారం లభించిందనీ సాయంత్రానికి కేసు ఛేదిస్తామని చెప్పినా దాని నిర్ధారణ కోసం ఇప్పటికి కూడా పోలీసులు తర్జన భర్జన పడుతున్నారు. సీసీటీవీ దృశ్యాలను మరోసారి అధ్యయనం చేస్తున్నారు.డాగ్ స్క్వాడ్, పోస్టుమార్టం నివేదికను దగ్గర పెట్టుకొని పలువురు అనుమానితులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే 60 మందికి పైగా అనుమానితులను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. యువకుడు లోకేశ్?ను అదుపులోకి తీసుకున్న పోలీసులు మరోసారి అతని ద్వారా వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. హత్యలో అతని ప్రమేయం లేకపోయినా అతని అల్లరి గ్యాంగ్ ఏమైనా ఈ ఘాతుకానికి పాల్పడిందా అనే కోణంలో ఆరా తీస్తున్నారు. పరువు కోసం అమ్మాయి కుటుంబ సభ్యులు ఏమైనా హత్య చేశారని కోణంలో కూడా వారి కుటుంబ సభ్యులను ప్రశ్నిస్తున్నారు.ఇవి కాకుండా మూడో కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది. గండికోటకు ఈనెల 14వ తేదీన పర్యాటకులు ఎవరెవరు వచ్చారు అనే దాని పైన వివరాల సేకరించి అనుమానితుల్ని ప్రశ్నిస్తున్నారు. చిన్న ఆధారం లభించినా దాన్ని నిర్ధారించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కేసు కొలిక్కి తీసుకురావడానికి మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ కేసును ఛేదించడానికి సాంకేతిక బృందం నిరంతరం శ్రమిస్తోందని పోలీసు వర్గాలు అంటున్నాయి. గండికోటలో ప్రైవేటు గదులు అద్దెకిచ్చే యజమానులు కూడా పోలీసులు ప్రశ్నిస్తున్నారు.జమ్మలమడుగు మండలం గండికోటలో ఈ నెల 14వ తేదీన ఇంటర్ విద్యార్థిని హత్యకు గురైంది. అప్పటి నుంచి అనుమానితులు, బాధితులను పోలీసులు పలుమార్లు విచారిస్తున్నారు. అయినా ఈ ఘాతుకానికి కారణాలు తెలియడం లేదు. ఈ కేసులో చిక్కుముడులు విప్పేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నా ఓ కొలిక్కి రావడం లేదు. యువతి సోదరుడిని పోలీసులు గురువారం అదుపులోకి తీసుకుని విచారించారు. అదే రోజు గండికోట వెళ్లిన అతని ఫోన్ కాల్ డేటాను సైతం విశ్లేషిస్తున్నారు.లోకేశ్ అనే యువకుడు విద్యార్థినితో బైక్?పై గండికోటకు వెళ్లిన సమయాన్ని కాలేజీ యాజమాన్యం నుంచి ఆమె సోదరుడు తెలుసుకున్నారు. యువతి సోదరుడు వస్తున్నారనే అనుమానంతో లోకేశ్ యువతిని వదిలేసి బైక్?పై ఒంటరిగా వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఉదయం 11 గంటలకు విద్యార్థిని సోదరుడు అక్కడికి వచ్చారు. పదిహేను నిమిషాల పాటు ఉండి గండికోటలోనే ఉండి, లోకేశ్ అక్కడ లేడని తెలుసుకుని వెనుదిరిగినట్లు చెప్తున్నారు. గండికోటలో 12 గంటల వరకు బతికే ఉన్న విద్యార్థిని, ఆ తర్వాత ఎలా హత్యకు గురైందని పోలీసులు విచారిస్తున్నారు.మృతదేహంపై కమిలిన గాయాలు: ఇంటర్మీడియట్ విద్యార్థిని పోస్టుమార్టం రిపోర్టులో పలు విస్తుగొలిపే అంశాలు వెలుగుచూశాయి. పోలీసులకు యువతి మృతదేహం లభ్యమైనప్పుడు ఆమె ఒంటిపై ఎలాంటి దుస్తులు లేవు. శరీరంపై పలుచోట్ల, భుజంపై రెండుచోట్ల పెద్దగా కమిలిన గాయాలున్నాయి. ముక్కు పగిలిపోయి, అరికాళ్లు కమిలిపోయి ఉన్నాయి. కాలేయం పగిలిపోయిందని రిపోర్టులో తేలింది. నిందితులు పిడిగుద్దులు కురిపించి, రాళ్లు, కర్రలతో దాడి చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

## ములకనూరులో మంత్రి పొన్నం పర్యటన

**హుస్నాబాద్** భీమదేవరపల్లి మండలంలో ములకనురు లో మంత్రి పొన్నం ప్రభాకర్ నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎంఆర్ఎఫ్,ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్, స్టీల్ బ్యాంక్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,ఇతర అధికారులు ముఖ్య నేతలు హాజరయ్యారు.మంత్రి పొన్నం మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో గురువారం కోహెడ మండలం లో గవర్నర్ ద్వారా స్టీల్ బ్యాంక్ ప్రారంభం చేసుకున్నాం. ఈ మండలంలో 44 మహిళా సంఘాలు ఉంటే 21 మొదటి దశలో ఇస్తున్నాం.. త్వరలో 23 సంఘాలకు ఇస్తామని అన్నారు.ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మారుస్తాం. పెళ్ళిళ్ళు శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించి స్టీల్ సామాగ్రి వాడాలి. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉందివేడి అన్నం ప్లాస్టిక్ కవర్ లో వేసుకొని తినడం వల్ల ఆది విషం గా మారి క్యాన్సర్ సంబంధిత వ్యాధులు వస్తాయి. అందరూ స్టీల్ వస్తువులు మోదుగా ఇస్తారు వాడాలి. నియోజకవర్గంలో 340 హోటల్ ఉంటే హోటల్ కి 100 చొప్పున 34 వేలు గ్లాస్ లు అందించాం.భీమదేవరపల్లి మండలంలో 49 హోటల్ లకు 4900 స్టీల్ గ్లాసులు అందించాం. ప్లాస్టిక్ లో చాయ్ తాగడం వల్ల మనకి మనం పైసలు ఇచ్చి కాన్సర్ తెచ్చుకుంటున్నట్టు, గత 10 ఏళ్లలో ఈ మండలానికి ఒక్క డబుల్ బెడ్ రూం కూడా రాలేదు, నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. మొదటి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం..ఇప్పుడు రెండవ దశ ఇల్లు వస్తున్నాయని అన్నారు.ప్రతి ఇంటి నిర్మాణానికి 8 ట్రాక్టర్ ల ఇసుక ఉచితంగా ఇస్తున్నాం. మీకు ఇల్లు కట్టుకోవడానికి పెట్టుబడికి మహిళా సంఘాల నుండు లక్ష రూపాయల రుణం ఇస్తారు. 400-600 పిట్లు లోపే ఇల్లు నిర్మించాలి అని చెప్పింది. ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి తో ముందుకు పోతున్నాం. 10 సంవత్సరాల తర్వాత రేషన్ కార్డులు వస్తున్నాయి. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేక పోయింది.1286 రేషన్ కార్డులు భీమదేవర పల్లి మండలానికి మంజూరు అయ్యాయి.డబ్బులు ఉన్నోళ్లు మాత్రమే తినే సన్న బియ్యం అందరికీ పంపిణీ చేస్తున్నామని అన్నారు.

## సహకార సంఘం కార్యాలయాన్ని పరిశీలించిన తెదేపా అధ్యక్షుడు

**బ్రహ్మంగారిమఠం** తహసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న సహకార పరపతి సంఘం కార్యాలయాన్ని శుక్రవారం కాబోయే చైర్మన్ యల్లటూరు సాంబశివారెడ్డి తో కలిసి పరిశీలించిన మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి. వారం లేదా పది రోజుల్లో నూతన చైర్మన్ గా యల్లటూరు సాంబశివారెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డినెన్స్‌కి గవర్నర్ ఆమోదం తెలుపుతారా.?

**హైదరాబాద్** ఆర్డినెన్స్‌కి గవర్నర్ ఆమోదం తెలుపుతారాతెలంగాణ హైకోర్టు గడువులోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. దీంతో ఎన్నికలకు అంతా సిద్ధం చేస్తోంది. ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదం కోసం పంపింది. ఆర్డినెన్స్ ముసాయిదాను గవర్నర్ ఆమోదిస్తే చట్టసవరణ అమల్లోకి రానుంది. దీనికి అనుగుణంగా డెడికేటెడ్ కమిషన్.. స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయనుంది. వాటి ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపనుంది. అయితే గవర్నర్ ఆమోదిస్తారా లేదా, అనేది ఉత్కంఠగా మారింది.

## టీయూడబ్ల్యూజే హెచ్ -143 జిల్లా నూతన కార్యవర్గం

**జగిత్యాల,** :టియూడబ్ల్యూజే హెచ్ 143 జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక జరిగినట్లు ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, ఎలాక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్ తెలిపారు.శుక్రవారం జిల్లా లోని కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా అడ్లగట్ట గంగాధర్,కోశాధికారిగా కటుకం రాజేష్,ఉపాధ్యక్షులుగా కాటుకం నాగారాజు,నేరెళ్ల సుభాష్, కనుక సంజీవ్, కల్వకొట చంద్ర ప్రకాష్,సహాయ కార్యదర్శులుగాయండీ సాజీద్ అలీ,గంట శ్రీనివాస్,నోముల నర్సింహారెడ్డిఎండీ హైమద్, ప్రచార కార్యదర్శులుగా రుద్ర రాంప్రసాద్, శికారి గోపి, సంయుక్త కార్యదర్శులు గా నాంద్యాడపు శ్రీనివాస్,బెజ్జారపు నవీన్,అర్గనైజింగ్ సెక్రెటరీలుగా తోకల పవన్,గాంధారీ రాజేంధర్సామల్ల శ్రీనివాస్,బొద్దురి సతీష్, కార్యవర్గ సభ్యులుగా జిల్లా శ్రీనివాస్,అడేపు ఆశోక్,వేముల పరంధాంలు,ఎండీ ఫిరోజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శికారి రామకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ లు నూతన కార్యవర్గాన్ని అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు యూనియన్ బలోపేతానికి తమవంతు కృషి చేస్తారని తెలిపారు.

## తిరుమలగిరిలో దొంగల హల్ చల్

**సూర్యాపేట** సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో దొంగలు రెచ్చిపోతున్నారు.మండల కేంద్రంలోని ఏఎం ఫోటో స్టూడియోలో పట్టపగలే 5 లక్షల విలువైన ఫోటో కెమెరా కిట్టు మొత్తం గుర్తు తెలియని వ్యక్తి దొంగతనం చేశాడు.

ఫోటో స్టూడియో ఓపెన్ చేసి ఉండటం షాప్ లో ఎవరూ లేకపోవడంతో ఇదే అదునుగా భావించి డబ్బుల కోసం వచ్చిన వ్యక్తి డబ్బులు దొరకపోవడంతో ఫోటో కెమెరాను తీసుకువెళ్లాడు. వ్యవహారం మొత్తం సీసీ కెమెరాలో రికార్డయింది.జీవనోపాధి కోసం తీసుకున్న ఫోటో కెమెరా దొంగలు తీసుకుపోవడంతో ఏం చేయాలో అర్థం కాక స్టూడియో ఓనర్ బండారు లాలయ్య తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తహసిల్దార్‌ను కలిసిన తెదేపనేతలు



**బ్రహ్మంగారిమఠం** బ్రహ్మంగారిమఠం మండల తహసిల్దార్ కే .కార్తీక్ గురువారం నూతన తహసిల్దార్ బాధ్యతలు చేపట్టారు .ఈ సందర్భంగా శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నపల్లి సుబ్బారెడ్డి ,సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఎల్లటూరు సాంబశివరెడ్డి ,తెలుగుదేశం మండల ఉపాధ్యక్షులు శీలం నరసింహులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్సార్ శ్రీనివాస రెడ్డి ,పూజా శివయ్య ,మలినేని రామయ్య, ఇటుకల ప్రసాదు, బండి సుబ్బయ్య, వీరయ్య , సన్నపురి శీను, పత్తి సురేష్ గుప్తా ఇతర నాయకులు కార్యకర్తలు వేరువేరుగా తహసిల్దార్ ను కలిసి శాలువా కప్పి పూలమాలను వేసి స్వాగతించారు. అంతకు ముందు మండల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నపల్లి సుబ్బారెడ్డి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతుల సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు సమస్యలను పూర్తి చేయాలని తహసిల్దార్ కోరినట్లు వారు తెలిపారు.

## సుపరిపాలనలో తొలి అడుగు



**బ్రహ్మంగారిమఠం** మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి సూచనలతో మండలంలోని కేశవాపురం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశవపురం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ కరపత్రాలను అందజేసి ఒక సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన సంక్షేమ పథకాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగారు. ఈ సందర్భంగా కొందరు ప్రజలు మాకు తల్లికి వందనం డబ్బులు పడలేదని వారి దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి తల్లికి వందనం డబ్బులు పడేలాగా చేస్తామని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వ?

## రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై మంత్రుల బృందం భేటీ



**అమరావతి** వెలగపూడి సచివాలయంలో మంత్రుల కమిటీ సమావేశం జరిగింది. ఎస్సి,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై చర్చ జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గుమ్మడి సంధ్యారాణి, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇతర రాష్ట్రాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తీరుపై చర్చ జరిగింది. పలు కేసుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులపైనా సమావేశంలో చర్చ జరిపారు. మరొకసారి సమావేశం కావాలని మంత్రుల కమిటీ నిర్ణయించింది.

## కేసీఆర్ రాసి పెట్టుకో..2034 వరకు నేనే సీఎం

గ్రామాల నిర్వాసితులకు, జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ మాట తప్పారని, అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదని ప్రశ్నించారు. 'కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా?' అని కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు వస్తుంటే కేసీఆర్‌కు దుఃఖం వస్తుందా అని ప్రశ్నించారు. 'పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు..? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు?' అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేసీఆర్‌కు మద్దతిస్తున్న జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు.? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది.? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారు. 2019లో కడితే, 2023లో అది కూలింది. చిన్న గుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడు' అంటూ కేసీఆర్ పాలనా వైఫల్యాలను రేవంత్‌రెడ్డి ఎత్తి చూపారు. '2034 వరకు పదేళ్లపాటు పాలమూరు బిడ్డ (తాను) సీఎంగా ఉంటాడు. కేసీఆర్ ఈ విషయాన్ని డైరీలోనో, నీ గుండెలపైనో రాసుకో' అని సవాల్ విసిరారు. పాలమూరు నుంచే ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతానని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. 'ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందల కోట్లు ఖర్చు అయినా ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం' అని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణలోని ప్రాజెక్టులను అడ్డుకోవద్దని ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 'చంద్రబాబూ, మీరు విజ్ఞులు. మీరే కల్వకుర్తి మొదలుపెట్టారు. మీరు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాలమూరు-రంగారెడ్డి మొదలైంది. మీ కాలంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులను అడ్డుకోవడం ఏం న్యాయం.?' అని ప్రశ్నించారు. 'పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను అడ్డుకోవద్దు. నాడు పాలమూరును మీరు దత్తత తీసుకున్నారు. చంద్రబాబూ మీరు బాధ్యతగా ఉండండి, మమ్మల్ని బతకనీయండి. రాయలసీమ ఎత్తిపోతలను రద్దు చేయాలని కోరుతున్నా' అని సీఎం అన్నారు.

## భాగ్యనగరాన్ని ముంచెత్తినభారీ వర్షం

వరద నీరు వచ్చి చేరింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉప్పల్ స్టేడియం నుంచి హబ్సిగూడ వరకు భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. యూసఫ్‌గూడ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కొన్నిచోట్ల మ్యాన్‌హోళ్లు తెరుచుకున్నాయి. నాచారం భవానీనగర్‌లో మోకాలి లోతు వరద నీరు ప్రవహించింది. భాగ్యనగర వాసులంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. అత్యవసరమైనతే తప్పా బయటకు రావొద్దని తెలిపింది. మారేడ్‌పల్లి పికెట్ ప్రాంతంలో అత్యధికంగా 11.28 సెం.మీ వర్షపాతం నమోదయ్యింది. మారేడ్‌పల్లి, బాలానగర్, బండ్లగూడ, ముషీరాబాద్ ప్రాంతాల్లో 11 సెం.మీ, ఉప్పల్, మల్కాజ్‌గిరి ప్రాంతాల్లో 10 సెం.మీ, అంబర్‌పేట, కుత్బుల్లాపూర్ ప్రాంతాల్లో 8 సెం.మీ వర్షపాతం కురిసింది. హైదరాబాద్‌లో భారీ వర్షం దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్రెడ్డి ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

## హైదరాబాద్‌లో భారీగా వరదలు

సాయంత్రం వరకు నగరంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. వర్షానికి ఐటీ ఏరియా, కొండాపూర్, ఐకియా, బయోడైవర్సిటీ, గచ్చిబౌలి, రాయదుర్గం, మాదాపూర్ లో భారీగా ట్రాఫిక్ ఏర్పడింది. ఈ మేరకు రోడ్లపైకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాలకు సికింద్రాబాద్ లోని 'పైగా'కాలనీ నీట మునిగింది. కాలనీలో ఉన్న ఇళ్లలోకి భారీ చేరిన వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్థానికంగా కొన్ని పరిశ్రమలు, షోరూమ్స్ ఉద్యోగులు వరద నీరులో చిక్కుకున్నారు. అలా చిక్కుకున్న వారందరినీ బోట్ల సాయంతో బయటకు తీసుకువచ్చారు హైడ్రా అధికారులు.మరోవైపు భారీ వర్షాల హెచ్చరికలతో అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్ సమన్వయంతో పని చేయాలన్నారు. విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు భారీ వర్షాలకు నీట మునిగిన ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ పర్యటిస్తున్నారు. సికింద్రాబాద్ ప్రాంతలోని పైగా కాలనీ నీట మునిగింది. హైడ్రా డీఆర్ ఎఫ్ సిబ్బందితో పాటు మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్ లు కూడా రంగంలో దిగి సహాయక చర్యలను ముమ్మరం చేశాయి. మాసబ్ ట్యాంక్, హైటెక్ సిటీ, అయ్యప్ప సొసైటీ, గాజులరామారం, కూకట్ పల్లి, హాఫిజ్‌పేట్ వంటి ప్రాంతాల్లో భారీగా వరదనీరు నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## మహారాష్ట్ర వద్దు.. తెలంగాణ ముద్దు

తెలంగాణలోనే తమ గ్రామాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ను కలిసి వినతి పత్రం అందజేశారు. మేము తెలంగాణలోనే ఉంటామని, మహారాష్ట్రతో తమకు సంబంధం లేదని అంటున్నారు. ఓటు, ఆధార్, రేషన్ కార్డుల ఆధారాలు తెలంగాణలోనే ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బాగున్నాయని, తమను తెలంగాణలోనే కొనసాగించాలని కలెక్టర్ ను కోరారు. మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దులో ఉన్న కెరమెరి మండలంలోని 12 గ్రామాల వివాదం ప్రస్తుతం కోర్టులో కొనసాగుతోంది. 1987లో ఈ గ్రామాలను మహారాష్ట్రలో విలీనం చేర్చుకోవడంతో వివాదం మొదలైంది. అప్పటి నుంచి రెండు రాష్ట్రాలు పాలించడంతో పాటు రెండు రాష్ట్రాల నుంచి సంక్షేమ పథకాలు అమలు కావడంతో పాటు తమ ఓటు హక్కును వినియోగించే అరుదైన అవకాశం కూడా లభించింది.

## తమ్ముడు లాంటి లోకేష్‌ను కలిస్తే తప్పేంటీ.?

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.ఏపీ మంత్రి నారా లోకేష్‌తో కేటీఆర్ అర్ధరాత్రి రహస్యంగా కలిశారన్న ఆరోపణలపై ఆయన స్పందించారు. "నేను లోకేష్‌ను కలవలేదు, కలిసినా తప్పేంటి.? లోకేష్‌ను అర్ధరాత్రి కలవాల్సిన అవసరం నాకేంటి?" అని ప్రశ్నించారు. ఈ ఆరోపణలు చంద్రబాబుతో రేవంత్‌రెడ్డి రహస్య ఒప్పందం బయటపడటంతో చేస్తున్న 'డైవర్షన్ పాలిటిక్స్' అని కేటీఆర్ విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలోనూ రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారని కేటీఆర్ ఆరోపించారు. "బనకచర్లపై చర్చించామని ఏపీ మంత్రి నిమ్మల అన్నారు, కానీ చర్చించలేదని రేవంత్ చెప్పారు.

ఇందులో నిజం ఏది?" అంటూ నిలదీశారు."అసెంబ్లీలో చర్చిద్దామంటున్నారు, మా మైక్ కట్ చేయకుండా ఉంటే చర్చకు సిద్ధం" అని కేటీఆర్ సవాల్ చేశారు. రేవంత్‌రెడ్డిని "మానసిక హాస్పిటల్‌లో చూపించాలి" అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలదీస్తూనే ఉంటామని, ప్రజల పక్షాన పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. 'రేవంత్‌లా నేను దొంగను కాదు, సంచులు మోయలేదు' అంటూ కేటీఆర్ వ్యంగ్య బాణాలు విసిరారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పగించి తెలంగాణకు ద్రోహం చేశారని ఆరోపించారు. అంతేకాకుండా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లను రేవంత్‌రెడ్డి ట్యాప్ చేయిస్తున్నారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్ని నిజాలను బయటపెడతానని కేటీఆర్ ప్రకటించారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు

## మొక్కలు నాటుదాం ... కాలుష్యాన్ని నివారిద్దాం..

**- ఎంపీడీవో లలిత.**

**కమాన్ పూర్** మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించే బాధ్యత మనందరిపై ఉందని కమాన్ పూర్ ఎంపీడీవో గంగాల లలిత అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి మరియు స్వచ్ఛ సర్వేక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ లలిత మాట్లాడుతూ నేడు కాలుష్యం పెరిగిపోతుందని దాని నివారణ ఒక్కటే మొక్కలు నాటడం చెట్లను పెంచడం అని అన్నారు. నేటి మొక్కలే రేపటి వృక్షాలుగా మారుతాయి అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల వద్ద మొక్కలు నాటాలని ఆమె పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో స్వచ్ఛత పాటించి చెత్తాచెదారం లేకుండా చూడాలని మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం శైలజ శాంతి, ఇన్చార్జి ఎంపీఓ అల్వాల మారుతి, గ్రామ కార్యదర్శి అంబటి శంకర్, సీసీ ఎల్లమ్మ,బర్ల భూమయ్య లక్ష్మణ్ తోపాటు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు మహిళా గ్రూప్ సభ్యులు గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ వెంకటస్వామి భౌతికాయానికి నివాళ్లు అర్పించిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్...



**శామీర్ పేట జూలై 18(ప్రజా స్వరం)** రాజీవ్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మజీద్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ కోరబోయిన వెంకటస్వామి మృతదేహాని శుక్రవారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూరా మల్లారెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెంకటస్వామి సర్పంచ్ గా గ్రామానికి ఎనలేని సేవలను మరువలేనివి గుర్తు చేశారు. అలగే ఆయన లేని లోటు పార్టీ ఎంతో తీవ్ర నష్టం అని అన్నారు. ఆయనతో పాటు సందర్శించినవారిలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ ఆయన కు నివాళులు అర్పించి ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబానికి 20000వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటి డైరెక్టర్ తుంకి బిక్షపతి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి తుంకి.రమేష్, ఎస్ మోహన్ రెడ్డి, మండల బిఆర్ఎస్ యూత్ నాయకుడు వంగ. వెంకట్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు తదితరులు అంతిమయతలో పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశంలో చెత్తను తగులపెట్టిన వారికి రూ:2500/-జరిమానా



**శామీర్ పేట జూలై 18 (ప్రజా స్వరం)** తూంకుంట పురపాలక సంఘ పరిధిలోని 16వ వార్డు దేవరాయంజాల్ (ఎలిగలగూడ)లో శుక్రవారం రోడ్డు పక్కన గల బహిరంగ ప్రదేశంలో చెత్తను



తగులపెట్టిన వారికి రూ:2500/- జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్.జ్యోతి మాట్లాడుతూ ఎన్నిటి నిబంధనలను బేఖాతరు చేసి బహిరంగ ప్రదేశాలలో చెత్తను తగలబెట్టకూడదని ఒక వేళ అట్టి నిబంధనలను అతిక్రమిస్తే జరిమానా విధించడం జరుగుతుందని, వాణిజ్య సముదాయాలలో షాపుల ముందు చెత్త వేసినా లేదా తగుల పెట్టిన మున్సిపల్ చట్టప్రకారం జరిమానా విధించడం జరుగుతుందని తెలియజేశారు.

## అడవి నుండి తప్పిపోయి ఊరిలోకి
# వచ్చిన వన్య ప్రాణి జింక




**కడప** మైదుకూరు మున్సిపాలిటీ బద్వేల్ రోడ్డు సబ్ స్టేషన్ సమీపంలో కుక్కల దాడిలో జింక్ గాయపడింది. కుక్కల బారి నుండి జింకను స్థానికులు కాపాడారు. ఘటనలో జింకకు గాయాలు అయ్యాయి. తరువాత ఫారెస్టు అధికారులు వచ్చారు. వారి సూచన మేరకు గాయపడిన జింకకు ప్రథమ చికిత్స చేసిన తరువాత జింకను స్వాధీనం చేసుకుని తీసుకెళ్ళారు.

# బీసీపై చిత్తశుద్ధి ఉంటే సీఎం రాజీనామా చేయాలి..

**పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు బీజేపీ గెలుపు ఖాయం...**
**2028 లో తెలంగాణ లో బీజేపీ అధికారం లోకి...**
**రైతులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ....**
**40 లక్షల సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ**
**రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రావు...**








**మెదక్ జూలై 18 (ప్రజా స్వరం)** నూతనంగా రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్ర రావు మొట్టమొదటి సారి గా మెదక్ జిల్లా వస్తున్న క్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంబోజి పల్లి నుండి మెదక్ జిల్లా కేంద్రం సాయి బాలాజీ గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెదక్ జిల్లా కార్యకర్తల సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మాట్లాడుతూ తెలంగాణ లో 40 లక్షల సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ అన్నారు. విమర్శలు చేసే పక్క పార్టీ నేతలు గత పదేళ్ల లో కేంద్రం ఇచ్చిన నిధుల గురించి ఎందుకు చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పరిపాలన పక్కన పెట్టిందని అన్నారు. మోస పూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, రాష్ట్రంలో రైతులు పంట లు వేసుకుని సాగునీటి కోసం ఎదురుచూస్తుంటే రైతులకు సింగూరు నీటిని విడుదల చేయండి అంటే పట్టించుకోవడం లేదనీ అన్నారు. రైతులకు మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధి గురించి పార్లమెంట్ లో తన గళాన్ని వినిపిస్తున్న ఏకైక వ్యక్తి ఎంపీ రఘునందన్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్రం నిధులతోనే నేషనల్ హైవే, రైలు లైన్స్ నిర్మించడం జరుగుతుందనీ, ఈ విషయం ఎప్పుడూ కూడా ప్రభుత్వ పెద్దలు చెప్పలేదని అన్నారు. బీసీ రిజర్వేషన్ పై చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ రాజీనామా చేసి బీసీ నీ సీఎం చేయాలని అన్నారు. కాంగ్రెస్ కేంద్రంలో ఉన్నప్పుడు దేశం వ్యాప్తంగా అవినీతి కి పాల్పడిందనీ ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 % రిజర్వేషన్స్ లో 10% ముస్లింలకు ఇస్తే బీసీలకు నష్టం జరుగుతుందనీ, మిమ్మల్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించే బాధ్యత మాది అన్నారు. 2028 లో తెలంగాణ లో బీజేపీ నీ అధికారంలోకి తీసుకునే రావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారాని, దీనికి మీరు చేయాల్సిన కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళండమే పేర్కొన్నారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ కోసం నేను పని చేస్తా అన్నారు. మెదక్ ఎంపీ గా రఘునందన్ రావు ఎలా



గెలుస్తాడో చూస్తా అని చెప్పిన వారికి ఎన్నికల్లో ఓటు ద్వారా సరైన సమాధానం చెప్పమని అన్నారు. నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు కు చిన్నపాటి నుండి మెదక్ కు విడదీయలేని అనుబంధం ఉందనీ అన్నారు. దేశంలో కార్యకర్తల కష్టం వస్తే అర్ధరాత్రి నిలబడే పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఒక్క బీజేపీ పార్టీ అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో రైతులకు సన్న వడ్ల కు బోనస్ ఇస్తామని చెప్పి సున్నం పెట్టారని తెలిపారు. ఈ దేశంలో మతం పేరుతో విభజించి ఓట్లు అడిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి బీసీ పైన చిత్తశుద్ధి ఉంటే మీ క్యాబినెట్ లో బీసీ లకు 8 సీట్లు ఇవ్వాలని అన్నారు. ఢిల్లీ లో సీఎం రేవంత్ నిన్న మీడియా తో చేసింది చిట్ చాట్ కాదు చీటింగ్ చాట్ తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు బీసీ రిజర్వేషన్ 42 శాతం ఇస్తానని చెబుతూ అందులో 10% ముస్లిం లకు ఎలా ఇస్తారని అన్నారు. ఇందిరాగాంధీ ఎంపీ గా ఉన్నప్పటి నుండి మెదక్ రైలు ఇస్తానని ఆశ చూపారు తప్ప బీజేపీ నరేంద్ర మోడీ నాయకత్వంలో నే మెదక్ రైలు ప్రారంభించుకున్నామని, ఈ ఘనత ఆయనే కే దక్కుతుందని అన్నారు. ఇక్కడి ప్రాంతాల్లో ఎక్కువగా ఇక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని నేషనల్ హైవే వేస్తున్నామని అన్నారు. త్వరలో మెదక్, నర్సాపూర్ 4 వరుసల రోడ్డు నిర్మించి



తీరుతాం అన్నారు. ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ మనోధైర్యం మిమ్మల్ని గెలిపిస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, కరణం పరిణీత, సంగప్ప, కామారెడ్డి జిల్లా ప్రభారి, మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జనగామ జిల్లా ప్రభారి నంద రెడ్డి, జిల్లా ఇంచార్జీ రాగి రాములు, సుభాష్ చంద్ర గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లు శ్రీనివాస్, ఎమ్ఎల్ఎన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కాలదేవి మధు, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, మండల అధ్యక్షురాలు బెండ వీణ, ఓబీసీ మోర్చా నాయకులు నిర్మల, బీజేపీ నాయకులు బక్కావారి శివ, నల్లాల విజయ్ కుమార్, రంజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

**మెదక్ జూలై 18 (ప్రజా స్వరం)** అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పాలన సాగుతుందని ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ తెలిపారు. శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యల ను దృష్టి లో పెట్టుకుని వాటిని ఆడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం చేయడం జరుగుతుందన్నారు. మెదక్ నియోజకవర్గం వ్యాప్తంగా 268 పైగా సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులను నేడు అందజేస్తామని అన్నారు. భవిష్యత్తును మెదక్ ను బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి, రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీ ముత్యం గౌడ్, రాగి



అశోక్, లక్ష్మీనారాయణ గౌడ్, రుక్మిణి కృష్ణ, అవారి శేఖర్,



రాజలింగం, కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్, శ్రీనివాస్ చౌదరి, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షునికి
# స్వాగతం పలికిన గుమ్మడిదల మండల శాఖ

**గుమ్మడిదల జులై 18 (ప్రజాస్వరం)** గుమ్మడిదల మండల కేంద్రంలోని మున్సిపల్ పరిధిలో గల టోల్ ప్లాజా వద్ద మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు రామచంద్ర రావుకు గుమ్మడిదల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో మరియు గుమ్మడిదల మండలం మహిళా మోర్చా అధ్యక్షురాలు సారా సృజనలక్ష్మి మహిళ నాయకుల బృందంతో మంగళ హారతితో అలాగే శాలువలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మరియు పట్టబద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమ్మాయిల్ అంజిరెడ్డి, జిల్లా రథసారథి జిల్లా అధ్యక్షురాలు గోదావరి హాజరై అధ్యక్షుల వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అందేలి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సామల అంజిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు గోవర్ధన్ రెడ్డి, జిన్నారం మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి, గుమ్మడిదల ప్రధాన కార్యదర్శిలు రాజు,రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పెగడ సంజీవ, కోశాధికారి రాజశేఖర్, పదాఅధికారులు సరిగరి వీరారెడ్డి,కానుకుంట జైపాల్ రెడ్డి, ముత్యాల గౌడ్, సోముల్ల సత్యనారాయణ గంగాగౌడ్, మాజీ అధ్యక్షులు యాదగిరి రాజిరెడ్డి, బొల్లారం సీనియర్ నాయకులు గడ్డపోతారం సీనియర్ నాయకులు, నల్లవల్లి శేఖర్, జిన్నారం మండల సీనియర్ నాయకులు మహిళ కార్యకర్తలు సుంకరి కవిత అనిత రాణి మరియు భూత్ అధ్యక్షులు తదిల్లు భారీగా పాల్గొన్నారు.



ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్
హైదరాబాద్ శనివారం 19, జులై 2025

# 1857 సిపాయిల తిరుగుబాటులో ఆంగ్లేయులకు ఎదురు తిరిగిన మొదటి సిపాయి మన మంగళ్ పాండే

## నేడు ఆయన జయంతి

భారతదేశనికి స్వేచ్ఛ, స్వాతంత్రం కావాలని కలలుకన్న మహనీయుడు అతడు. అతడి పేరు వింటేనే బ్రిటిష్ వారి గుండెలో చలి జ్వరం పుట్టించిన భారతదేశ సింహస్వప్నం. బహుశా ఈ తరం యువకులకు మంగల్ పాండే గురించి అంతగా తెలువకపోవచ్చు కానీ దేశ మొదటి స్వతంత్ర్య సంగ్రామంలో బొబ్బిలి పులిల పోరాడిన ధీరుడు. మంగల్ పాండే 19 జులై 1827న ఉత్తరప్ర దేశ్‌లోని నగ్వ గ్రామంలో దివాకర్, అభైరని పాండే లకు జన్మించాడు. 1857- 58 మధ్య కాలంలో ఉత్త ర, మధ్య భారతదేశంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సిపాయిల తిరుగుబాటు జరిగింది. భారత చరిత్రకా రులు ఈ తిరుగుబాటును ప్రథమ స్వతంత్ర్య సంగ్రా మంగా భావిస్తారు. దశాబ్దాలుగా భారతీయ సిపాయి లకి బ్రిటిష్ అధికారులకీ మధ్యగల జాతీయ, సాంస్కృతిక, సామాజిక వైరుధ్యాలు తిరుగుబాట్లకి దారితీశాయి. బ్రిటిష్ వారికి భారత పాలకులైన మొగలులు, పీష్వాల పట్ల నిర్లక్ష్య వైఖరి లాంటి రాజకీ య కారణాల వల్ల భారతీయులు బ్రిటిష్ పాలనను వ్యతిరేకించారు. డౌహాల్సి ప్రవేశపెట్టిన రాజ్యసంక్ర మణ సిద్ధాంతం లాంటివి ప్రజాగ్రహానికి కారణమ య్యాయి. ఈనేపథ్యంలో బ్రిటిష్ వారు సిపాయిలను ఇబ్బందులకు గురిచేశారు. దాని ఫలితంగా 1857 మార్చ్ నెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన సైనికుడు మంగల్ పాండే బ్రిటిష్ సార్జెంట్ మీద దాడిచేసి, అతని సహాయకుడిని గాయపరచాడు.

దానికి సార్జెంట్.. మంగల్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి పాండేను బంధించాలని జమిందార్‌ను ఆజ్ఞాపించాడు. అతను కూడా జమిం దార్ ఆజ్ఞను తిరస్కరించాడం ద్వారా సిపాయిల తిరుగుబాటు మొదలైంది. బ్రిటిష్ వారిని భారత సిపాయిలు ఊచకోత కోశారు. దీంతో మంగల్ పాండేను, జమిందార్‌ను బ్రిటిష్ ప్రభుత్వం పట్టుకొని ఏప్రిల్ 7న ఉరితీసింది. పాండే స్ఫూర్తితో మధ్య భారతదేశంలో ఝాన్సీరాణి, నానాసాహెబ్ లాంటి ధీరులు కూడా స్వతంత్ర్య సంగ్రామంలో పోరాడారు. పాండేకు గౌరవార్థం అప్పటి ప్రభుత్వం 1984లో పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసింది.




# గ్రామాల్లో మొదలైన స్థానిక సౌస్థల రాజకీయ అలజడి

**నర్సంపేట** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సౌస్థల షెడ్యూల్ వెలుపరుచునున్న నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ అలజడి మొదలైంది.పార్టీల వారీగా కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నారు.మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తు,మెజారిటీగా స్థానాలు కైవసం చేసునుకునేందుకు కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఒకరిపై ఒక్కరు విమర్శలు చేసుకుంటున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 31జెడ్ పి లు,556 జెడ్ పి టి సి స్థానాలు,556 ఎం పి పి స్థానాలు,5773 ఎం పి టి సి స్థానాలు,12778 గ్రామపంచాయతీలు,112694 వార్డు సభ్యుల స్థానాలు ఖరారు చేయగా అందులో వరంగల్ జిల్లాలో జిల్లా చైర్మన్ 1,జెడ్ పి టి సి లు 11,ఎం పి పి లు 11ఎం పి టి సి లు 130,జి పి లు 317,వార్డ్ లు 2754 ఉన్నాయి.జిల్లా వ్యాప్తంగా రాజకీయ సమీకరనలు ఉపందుకున్నాయి.కాంగ్రెస్,బి ఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు నూతన మండల కమిటీలను ఎన్నుకున్నారు.మండలాల వారీగా కార్యకర్తలను సమాయాత్తం చేస్తూ ఎవరికివారు పార్టీ బలోపేతం కోసం ప్రయత్నాలు చేసుకుంటున్నారు.బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు స్థానిక సౌస్థల్లో మెజారిటీ సీట్లు సాధించాలంటే 6 గ్యారంటీల మేనిఫెస్టోతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ఇచ్చిన హామీలు అమలు కాలేదనే ప్రచారం ముందుకు తీసుకు పోవాలనే లక్ష్యంతో కార్యకర్తలకు సూచనలు ఇస్తున్నట్లు సమాచారం.అధికార కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు సాధించు కోవాలనే లక్ష్యంగా,10 సంవత్సరాలు బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉండి నిరుపేద ప్రజలకు ఒక్క ఇళ్లు కట్టించ లేదనే ప్రచారం ప్రజల్లో కి తీసుకు వెళ్లడంతో పాటు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకు వెళ్లిందనే ప్రచారం చేయాలని,మేనిపెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటిల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత కరంటు,5 వందలకు గ్యాసు,రైతులకు 5 వందల బోనస్ రైతు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు,రాజీవ్ యువవికాసం,అమలు చేయబోయే మహాలక్ష్మి పథకాలను ప్రజల్లో కి తీసుకు పోవడంతో పాటు అర్హులైన నిరుపేదలకు ఉచిత సన్నబియ్యం పంపిణి కార్యక్రమం జోరుగా ప్రచారం చేసి మెజారిటీ స్థానాలు సాధించు కోవాలని చూస్తున్నట్లు సమాచారం.అదేవిదంగా బిజెపి స్థానిక సౌస్థల్లో కొంత మేరకు మెజారిటి సాధించుకోవాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలనే విదంగా కార్యకర్తలకు సూచనలు ఇస్తున్నట్లు సమాచారం.వామపక్షాల విషయానికి వస్తే ఎవరితోనైనా పొత్తు పెట్టుకుంటారా స్వాతంత్రంగా పోటీకి దిగుతారా అనేది వేచి చూడాల్సిందే

# బోనాల పండుగ

## కరీంనగర్ కొత్తపల్లి రూలర్



శారద విద్యానికేతన పాఠశాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన ఆషాడం మాసంలో జరుపుకునే బోనాల పండుగకు మీ కుటుంబ సభ్యులకు ఆనందాలు ,విజయాలు, సుఖసంతోషాలు ,ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు ఇవ్వాలని, అమ్మవారి దయ మీపై ఎల్లవేళలా ఉండాలని అలాగే మీ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలుఅమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే.బోనాల వేడుకలు గనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, పాల్గొనడం జరిగింది. భోగ మునిందర్ లింగ మూర్తి సత్యనారాయణ శ్వేత పావని అజయ్ సునిల్ తదితరులు పాల్గొన్నారు

## పోడు రైతులపై ఫారెస్ట్ దాడులు

**ఖమ్మం** ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం ఎర్రబోడు గ్రామానికి చెందిన పోడు రైతులకు ఫారెస్ట్ అధికారులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ గ్రామానికి చెందిన 60 మంది రైతులు హక్కు పత్రాలు ఉన్న పోడు భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు..2020 సంవత్సరంలో రైతులు సాగు చేసుకుంటున్న భూమిని ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకొని ఈ భూమి స్థానంలో మరొకచోట ఇస్తామని హామీ ఇచ్చి రైతులు సాగు చేసుకుంటున్న భూములో మొక్కలు నాటడం ప్రారంభించారు.. రైతులకు ఫారెస్ట్ అధికారులు మరొకచోట భూమి కెటాయించకపోవడంతో ఫారెస్ట్ అధికారులు రైతుల పోడు భూముల్లో నాటిన మొక్కలను తొలగించడం ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం గత కొన్ని రోజులుగా కొనసాగుతుంది. ఫారెస్ట్ అధికారులు భూమిని స్వాధీనం చేసుకుంటారని రైతులు ఆ భూముల వద్దనే దేరాలు వేసుకొని కాపలా ఉంటున్నారు. ఫారెస్ట్ అధికారులు ఆ దేరాలను కూడా తొలగించే క్రమంలో ఫారెస్ట్ అధికారులకు రైతులకు మధ్యన ఘర్షణ చోటు చేసుకుంది. అయితే ఈ ఘర్షణలో మహిళా రైతుల పై అధికారులు దాడి చేసి కొట్టారు. ఇరువర్గాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ సీఎం కుమారుడి నివాసంలో ఈడీ సోదాలు

ఛత్తీస్ ఘడ్ మాజీ సీఎం భూపేష్ భగేల్ కుమారుడు చైతన్య భగేల్ నివాసంలో ఈడీ అధికారులు తనిఖీలు జరిపారు. లిక్కర్ స్కామ్ కేసులో భాగంగా సోదాలు జరిగాయి. ప్రతినెలా రూ.2,161 కోట్లు వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. మద్యం సిండికేట్ ద్వారా వసూళు చేసినట్టు గుర్తించారు. రూ.205 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ స్వాధీనంచేసుకుంది.

## విజయవాడలో కారు బీభత్సం?

**- విద్యార్థినులకు గాయాలు**

**విజయవాడ** విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ఓ కారు బీభత్సం సృష్టించింది. కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతో ముందు వెళ్తున్న రెండు కార్లను ఢీకొట్టగా.. పక్కనే ఉన్న విద్యార్థినులపై కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో నలుగురు విద్యార్థినులకు తీవ్ర గాయాలయ్యాయి. మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## 6 కోట్లతో బీట్ రోడ్ పనులకు ప్రారంభం

**గోదావరిఖని :** రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సింగరేణి నిధుల నుండి రూ. 6 కోట్లు మంజూరు చేయించుకొని, వాటి ద్వారా జీఎం ఆఫీస్ నుండి మెయిన్ చౌరస్తా వరకు, పోలీస్ స్టేషన్ నుండి 5 ఇంక్లైన్ వరకు బిటుమిన్ రోడ్ (బిటి రోడ్) అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమం సందర్భంగా ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కొబ్బరికాయ కొట్టి పనులకు శుభారంభం చేశారు. ఈ రోడ్డుపనులు పూర్తి అయితే స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో కష్టాలు పడుతున్న ప్రజలకు ఇది గొప్ప ఊరట కలిగించనుంది.ఈ కార్యక్రమంలో ఆర్ జీవన్ జీఎం లలిత్ కుమార్ సింగరేణి సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

## నేత్రపర్వంగా అప్పన్న సహస్ర నామార్చన

**విశాఖపట్నం** శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి సహస్ర నామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు

## డ్రైనేజ్ కాలువలో పడేసిన నవజాత మగ శిశువు మృతి



**అనకాపల్లి** చోడవరం మండలం అంబేరిపురం గ్రామంలో నవజాత శిశువును మురుకు కాలవలో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి పూట పడేశారు పూర్తిగా అవయవాలతో పుట్టిన శిశువును కాలువలో ఉండడం చూసిన గ్రామస్తులు సమాచారం తెలుసుకున్న చోడవరం సీఐ అప్పలరాజు తన సిబ్బందితో దర్యాప్తు చేస్తున్నారు అనకాపల్లి డిఎస్పి శ్రావణి ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు పంచాయతీ, రెవెన్యూ వైద్యాధికారులు అంగనవాడి,ఆశా కార్యకర్తల తో విచారణ చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గంగాపురిలో బోరుబావి వేయించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

**-హర్షం వ్యక్తం చేస్తున్న గంగాపురి గ్రామస్తులు**




**మంథని** మంథని మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు గంగాపురి గ్రామంలో గల పంచ పాండవుల దేవాలయ అవసరాలకు, ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం బోరుబావి వేయించారు. గంగాపురి గ్రామ ప్రజల కోరిక మేరకు ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నిధులు మంజూరు చేయడంతో బోరు నిర్మాణం జరిగింది. గ్రామస్తుల వినతి మేరకు బోరు వేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు నాలుగో వార్డ్ గంగాపురి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. బోరు నిర్మాణంతో త్రాగునీటి కొరత తీరుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంథని పట్టణంలో మూడు బోర్లు మంజూరు కాగా అందులో ఒకటి గంగాపురి పంచ పాండవుల దేవాలయం వద్ద వేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నామని సుగుణ, కొండ చంద్రయ్య , బాణాల స్వామి, ఎరుకల రమేష్ బాబు, పోరాండ్ల రంజిత్, కొండ రవి, బండారి మహేందర్, పుల్లె లక్ష్మి,మెరుగు రాజశేఖర్, తాటి నాగేంద్ర బాబు, అడిచెర్ల సత్తయ్య, దాసరి శ్రీనివాస్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పొలంలో రైతుపై ఎలుగుబంటి దాడి

**మడకశిర** మండల పరిధిలోని వా.రాయపురం గ్రామంలో రైతు బూత్ రాజు తన పొలంలోకి పొలం పనులు నిమిత్తం చూసుకొని ఇంటికి వస్తుండగా మార్గం మధ్యలో బూత్ రాజు పై ఎలుగుబంటి దాడి చేసిందని ఆ గ్రామ ప్రజలు తెలిపారు, 108 వాహనం ద్వారా మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు బూత్ రాజుకు ఎలుగుబంటి దాడి చేసిందని విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని బూత్ రాజును పరమర్శించి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు, మెరుగైన చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం



## రెండోదశ పూలింగుకు ఈనెలాఖరులోపు నోటిఫికేషన్!

**- సమీకరణకు ఆమోదించిన కేబినెట్**

**- 9న జరిగిన సమావేశంలో నిర్ణయం**

**అమరావతి** రాజధాని నగర విస్తరణలో భాగంగా రెండో దశ భూ సమీకరణకు ఈ నెలాఖరులోపు 24, 25 తేదీల్లో నోటిఫికేషన్ ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది. అనుకోని పరిస్థితులు ఎదురైతే తప్ప ఎట్టి పరిస్థితుల్లోనూ నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి సింగపూర్ వెళ్లే లోపే దీనిపై స్పష్టమైన ప్రకటన రానుంది. ఇటీవల జరిగిన సిఆర్డిఏ ఆథారిటీ సమావేశంలో తుళ్లూరు, అమరావతి మండలాల్లో ఏడు గ్రామాల్లో భూ సమీకరణకు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. జులై 9వ తేదీన జరిగిన క్యాబినెట్ సమావేశంలోనూ ఆమోదం లభించింది. ఏపిసిఆర్డిఏ చట్టం సెక్షన్ 55లోని సబ్సెక్షన్ 2 ప్రకారం సిఆర్ డి ఏ రీజియన్ పరిధిలో భూ సమీకరణ పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీనిలో నోటిఫికేషన్ ఎప్పుడు ఇవ్వాలనే తేదీని ఖరారు చేయలేదు. దీంతో పూలింగు జరుగుతుందా లేదా అనే అంశంపై గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో ఈనెలాఖరులోపే పూలింగు నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దీనికి సంబంధించిన కార్యాచరణ కూడా సిద్ధం చేశారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ల నియామక ప్రక్రియను వేగవంతం చేశారు.

## జడ్పీ భేటికి హాజరయిన మంత్రి ఆనం



**నెల్లూరు** జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన నెల్లూరు జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిధి గా రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి హాజరయ్యారు. శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కావలి, ఉదయగిరి శాసనసభ్యులు డి వి కృష్ణ రెడ్డి, కాకర్ల సురేష్, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. దివంగత మాజీ జెడ్పీ చైర్మన్ బాలచెన్నయ్య కి సభ సంతాపం తెలిపింది.

%Edited, Printed, Published and Owned by PURAM MAHESHWAR Printed at HARI HARA ART PRINTERS,H.No.6-185,Toopran,Dist.Medak, Telangana-502336. and Published at H.No. 4-50/18,Kallakal, Vill-Kallakal,(PO). Kadlakal,(M) Manoharabad, Dist.Medak-Telangana -502336. Editor: PURAM MAHESHWAR. RNI. No:TELTEL/2006/17154. Cell:800860999